RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ శనివారం 24.01.2026 సంపుటి : 03 సంచిక : 53 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Saturday 24.01.2026 Volume: 03 Issue 53 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## ఒడిశా నైని బొగ్గు బ్లాక్ మర్మమేంటి?



5

# సూర్య ప్రతాపం



8

## అటు సూర్య.. ఇటు ఇషాన్? తుఫాన్ ఇన్నింగ్స్‌తో అదుర్స్

### రెండో టీ20లో టీమిండియా జయకేతనం

పొట్టి ప్రపంచకప్‌లోపే భారత కెప్టెన్ సూర్యకుమార్ యా దవ్(82 నాటౌట్) ఫామ్ అందు కున్నాడు. టీ20ల్లో తానొక సంచల నమని చాటుతూ రాయ్‌పూర్‌లో న్యూజిలాండ్ బౌలర్లకు తన విధ్వం సాన్ని కళ్లకు కట్టాడు.

# లీకుల డ్రామాలు

## రేవంత్‌పై కేటీఆర్ ఫైర్



- సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా
- ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు
- సీఎం రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్
- ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం
- లీకులతో వ్యక్తిత్వ హననానం చేస్తున్నారు
- విచారణ పేరుతో వేధింపులే వీరి లక్ష్యం
- వీళ్లు చేసేదేమీ లేదని కేటీఆర్ ఎద్దేవా

సీఎం బావమరిదే కింగ్ పిన్..
ఆధారాలున్నా చర్యలెందుకు లేవు..

7



### కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకో

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికా రులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం మీడియా సమా వేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.

### అవసరమైతే మళ్లీ విచారణ

సజ్జనార్ వెల్లడి

తప్పుడు కథనాలతో సంబంధం లేదు



# నేటి నుంచి షోరూమ్ వద్దే రిజిస్ట్రేషన్

### ప్రయోగాత్మక రిజిస్ట్రేషన్ విజయవంతం

### వాహనదారుడికి పత్రాలు అందించిన జేటీసీ



**హైదరాబాద్ , జనవరి 23 :** ఇక నుంచి కార్లు, బైక్‌లు కొ నుగోలు చేసినవారు వాటి రిజిస్ట్రేషన్ కోసం రవా ణా శాఖ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. డీలర్ వద్దే వాహనాల రిజిస్ట్రే షన్ చేసుకునేందుకు చేపట్టిన ప్రయో గాత్మక రిజిస్ట్రేషన్ విజయవంతమవడంతో నేటి నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని ఆర్టీఏ అధి కారులు తెలిపారు. రవాణాశాఖ కమి షనర్ ఆదేశాల మేరకు సాఫ్ట్ వేర్ తయారుచేసి ప్రయోగాత్మకంగా పరీ క్షించామని జాయిం ట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశే ఖర్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా 'ఎలివేట్ జెడ్ ఎక్స్ ఎంటీ 4' వీలర్‌కు రిజిస్ట్రే షన్ చేసి వాహన దారుకు సర్టిఫికెట్ అందజే సినట్టు చెప్పారు.

# ఫిబ్రవరి 11న మునిసిపోల్స్?

### ఈ నెల 27న షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, జనవరి 23:** ముని సిపల్ ఎన్నికల షెడ్యూ ల్‌పై ఊహాగానాలు జోరందుకు న్నా యి. ఈనెల 27న ఎన్నిక ల ప్రకటన ఉంటుందని, ఫిబ్ర వరి 11న పోలింగ్ నిర్వహిస్తా రని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ దిశగా ఎన్ని కల సంఘం అధికారులు సన్నా హాలు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అత్యధిక మునిసి పాలిటీలను గెలుచుకొనే వ్యూ హాలకు పదును పెట్టాయి. రాష్ట్రంలో 116 మునిసిపాలిట లకు, 7 కార్పొరేషన్లకు ఎన్నిక లు జరగనున్నాయి. 2,996 వార్డుల పరిధిలో 52,43,023 మంది ఓటర్లున్నారు. పోలింగ్ కేంద్రాలవారీగా ఓటర్ల జాబి తాను అధికారులు ఇప్పటికే ప్రచురించారు. ఎస్ఈసీ రాణి కుముదిని ఎన్నికల ఏర్పాట్లు,



సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో వ రుసగా వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు.

# టా ప్ర హుజురాబాద్ ఆధ్వర్యంలో డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ

**జనోదయ, హుజురాబాద్, జనవరి 23**

హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక ఏటీవో కార్యాలయము ఆవరణలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్( టా ప్రా) హుజూరాబాద్ శాఖ అధ్యక్షుడు భారత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏటీవో తోట సోనియా, ఎస్ టి ఓ పత్యం శివరామ కృష్ణ, టా ప్ర డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ టా ప్ర డైరీ మరియు క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేసిన హుజురాబాద్ యూనిట్‌ను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యల కొరకు ధర్నాలు నిరసనలు రిలే నిరాహార దీక్ష రూపంలో నిరంతర పోరా



టం చేస్తూ సమస్యల పరిష్కారంలో టా ప్ర ప్రధాన భూమిక ను పోషిస్తున్నదని తెలియజేయడానికి గర్వంగా ఉందన్నారు .మార్చి 2024 నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో తాత్సారం చేస్తూ పెన్షనర్లను మనోవేదనకు గురి చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ చర్యను గర్హిస్తూ పెన్షనర్లు అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెన్షనర్ల అందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించేం తవరకు టా ప్ర రాష్ట్ర శాఖ ఆదేశానుసారం తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సంద ర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా సంపత్ బాధ్యతల స్వీకరణ

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 23:**



బెల్లంపల్లి నూతన మున్సిపల్ కమిషనర్‌గా జె. సంపత్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.సమస్యల పరిష్కారంలో పట్టణంలోని ప్రజలు, వివిధ పార్టీల ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. ప్రజలందరి సహకారంతో బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు నడుపుతానని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్ సంపత్‌కు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రారంభమైన సమ్మక్క - సారలమ్మ జాతర సందడి

**- బెల్లం అమ్మకాలతో కళకళలాడుతున్న దుకాణాలు-**

**- అదే దారిలో మేకలు, కోళ్లు మద్యం దుకాణాలు-**

**జనోదయ, మందమర్రి జనవరి 23:**

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర మరో వారం రోజుల్లో ప్రారం భం కానుండగా అమ్మవార్లకు నైవేద్యాల రూపంలో బంగారం (బెల్లం) సమర్పించుకోవడం, మేకలు, కోళ్లు, బలి ఇవ్వడం ఆనవాయితీ. సమ్మక్క సారలమ్మ జాతర పూర్తిగా గిరిజన సంప్రదాయాల ప్రకారం జరగనుండగా, అమ్మవార్లను ప్రతి ఒక్కరు కొలుస్తూ నిలువెత్తు బంగారంను సమర్పించుకొని జంతు బలులతో అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరను ఘనంగా నిర్వహించుకొని అమ్మవార్ల అనుగ్రహం పొందేందుకు ప్రజలు తమ శక్తి వేరకు అమ్మవార్ల పూజలలో తరిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతర సందడి నెలకొంది. జాతర నెల రోజుల ముందు నుండే ప్రజలు తమ ఇండ్లలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ములుగు జిల్లాలోని మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు తరలి వెళ్లి అమ్మవార్లను దర్శించుకుంటారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మ వార్లకు ఎంతో ప్రీతిపాత్రమైన బంగారంను నిలువెత్తు తూకం వేయించు కొని ప్రజలకు పంపిణీ చేయడమే కాకుండా, తూకం వేసిన బంగారాన్ని మేడారం జాతరలో అమ్మవార్లకు సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు.

**జోరందుకున్న బెల్లు అమ్మకాలు**

సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లకు ఎంతో ప్రీతి ప్రాత్రమైన బంగారం (బెల్లం)ను అమ్మ వాళ్లకు సమర్పించడం ఆనవాయితీగా వస్తుండ



దంతో ప్రజలు మొక్కులు తీర్చుకునేందుకు నిలువెత్తు బంగారాన్ని తూకం వేసి అమ్మవార్లకు సమర్పించు కుంటారు. జాతరను పురస్కరించుకొని జిల్లాలోని ప్రధాన పట్టణాలలో వ్యాపారులు బెల్లం బుట్టలను సిద్ధం చేయడంతో జిల్లాలోని దుకాణాలు బెల్లం బుట్టలతో కళకళలాడుతుండగా ప్రజలు అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని తూకం వేయించు కుంటుండగా బెల్లం అమ్మకాలు జోరుగా సాగుతూ నిలువెత్తు బంగారం తూకాలతో దుకాణాలు కలకలాడు తున్నాయి. జిల్లాలోని కోల్ బెల్ట్ ప్రాంతాలైన మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, మంచిర్యాల, తో పాటు జిల్లా వ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బెల్లం అమ్మకాలు గత పక్షం రోజులుగా జోరందుకున్నాయి. ఇప్పటికే వ్యాపారులు టన్నుల కొద్దీ బెల్లంను అమ్మకాలకు సిద్ధం చేయగా ప్రజలు అమ్మవార్ల సేవలో తరించి బెల్లం తూకాలతో తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.

**ధర పెరిగిన తగ్గని అమ్మకాలు**

బెల్లం ధరలు ఆకాశాన్ని నటినప్పటికి అమ్మవార్లకు మొక్కులు అప్పగించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున బెల్లం తూకం వేయించి మొక్కులు తీర్చు కుంటున్నారు. గతంలో బెల్లం కిలో 30 రూపాయలు పలుకగా ప్రస్తుతం 42 రూపాయలకు చేరింది. జాతర సందర్భంగా అమ్మవార్లకు ప్రీతి పాత్రమైన బెల్లంను బంగారంగా పిలుస్తూ నిలువెత్తు బంగారాన్ని అమ్మవాళ్లకు సమర్పిస్తే కోరిన కోరికలు తీరుతాయని ప్రజల నమ్మకం. అంతే



కాకుండా సమ్మక్క జాతరకు బంగారానికి విడదీయరాని బంధం ఉండడంతో జాతరలో బెల్లానికి ప్రత్యేక స్థానం ఉంది. గతంలో కంటే బెల్లం ధరలు పెరిగినప్పటికీ జాతర సందర్భంగా అమ్మవారి అనుగ్రహం పొందేందుకు భక్తులు బెల్లం కొనుగోలు చేస్తుండటంతో బెల్లం దుకాణాలు భక్తులతో కళకళలాడుతున్నాయి.

**మద్యం, మాంసం దుకాణాల కళ కళ**

గిరిజన సంప్రదాయాల ప్రకారం జరిగే జాతరలో అమ్మవార్లకు బెల్లం సమర్పించడంతో పాటు జంతుబలులు ఇవ్వడం మధ్యాన్ని నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ కావడంతో, మద్యం దుకాణాలు, మేకల మండిలు, కోళ్ళ దుకాణాలు కలకల లాడుతున్నాయి. జాతర సందర్భంగా మద్యం, మాంసమును అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీగా వస్తుండటంతో మద్యం కొనుగోళ్ళు ఊపందుకున్నాయి. ఇదే సందర్భంలో జిల్లాలో మేకల మండీలు కొనుగోలు దారులతో కలకల లాడుతున్నాయి. మరో వారం రోజుల్లో జాతర ప్రారంభం కానుండగా, జాతర ప్రారంభమయ్యేసరికి ప్రజలు తమ ఇండ్లలో అమ్మవార్లకు బెల్లం, మేకలు కోళ్ల తో పూజలు చేయడం, అనంతరం మేడారంలో జరిగే మహా జాతరకు తరలి వెళ్లనున్నారు జిల్లాలో జాతర సందడి ప్రారంభం కావడంతో ఏ నలుగురు గుమిగూడిన జాతరకు సంబంధించిన సంభాషణలే వినపడుతుండడంతో జిల్లా వ్యాప్తంగా జాతర వాతావరణం నెలకొంది.

# బాలపెల్లిలో ఘనంగా వసంత పంచమి



**జనోదయ, జగిత్యాల, జనవరి 23**

జగిత్యాల జిల్లా జగిత్యాల మండలంలోని బాలపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాన్ని పూలు, అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. కార్యక్రమం సరస్వతి దేవి పూజతో ప్రారంభమైంది. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్ కవిత, జమున సరస్వతి దేవి ప్రాముఖ్యత, విద్య విలువలను పిల్లలకు సులభంగా వివరించారు.వసంత పంచమి సందర్భంగా పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. పాటలు, పద్యాలు, చిన్న నృత్య కార్యక్రమాలు నిర్వహించగా, చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పిల్లలకు పోషకాహారం, ప్రసాదం అందజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ, ఇలాంటి పండుగల ద్వారా పిల్లల్లో సాంస్కృతిక అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు సంతోష్, ఆశ వర్కర్ వనిత, తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరై పిల్లలను ప్రోత్సహించారు.

# బెల్లంపల్లిలో వైభవంగా వసంత పంచమి



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 23:**

బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆచార్య బృందం ఆధ్వర్యంలో చిన్నారులకు వేద పండితులు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. జ్ఞాన సరస్వతి దేవాలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి సివిల్ జడ్జి జె. ముఖేష్ ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పెద్ద ఎత్తున తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం జరిపించారు. పట్టణంలోని దుర్గామాత దేవాలయం, మార్కండేయ ఆలయాల్లో చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదినాన్ని భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాల్లో
# ప్రవేశాల పోస్టర్ల విడుదల



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 23:**

బెల్లంపల్లి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆన్లైన్లో ఐదవ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు జరిగే ప్రవేశాలకు సంబంధించిన అడ్మిషన్ పోస్టర్లను ప్రిన్సిపల్ ఎండి. నీలు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నీలు మాట్లాడుతూ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులతో నాణ్యమైన విద్య తోపాటు పోషకాహారాన్ని అందిస్తూ నిరంతర పర్యవేక్షణలో విద్యాబోధన చేపడుతున్నట్లు చెప్పారు. మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7995057889 నెంబర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎల్ సి దాసరి రాజేందర్, బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దాసరి అరుణ, మాజీ కౌన్సిలర్ షేక్ ఆస్మా, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, మైనార్టీ నాయకులు ఇమామ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కథలాపూర్ పశు వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జనోదయ, మేడిపల్లి, జనవరి 23**



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని పశు వైద్య కేంద్రాన్ని పశు వైద్య మరియు పశు సంవర్థక శాఖ అధికారి ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న పశు వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రికార్డుల నిర్వహణ, శుభ్రత ప్రమాణాలు తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు.పశువులకు అందిస్తున్న వైద్య సేవలు సక్రమంగా ఉండాలని, రైతులు మరియు పశుపాలకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఔషధాల నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.అలాగే పశువుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా టీకాల కార్యక్రమాలు, గర్భ నిర్ధారణ సేవలు, అత్యవసర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సం దర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ తనిఖీలో సంబంధిత పశు వైద్యులు డా. దివ్యశ్రీతో పాటు సిబ్బంది రాజ్ కుమార్, రసూల్ పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో వసంత పంచమి వేడుకలు

**జనోదయ, మందమర్రి జనవరి 23:**

పట్టణంలోని హరిహర దేవస్థానంలో వసంత పంచమి పర్వదినం, ఆలయ రజతోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.ఉదయం గణపతి హోమంతో పూజా కార్యక్రమాలు ప్రారంభించి, స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు, మధ్యాహ్నం శాస్త్రోక్త కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



**బాధ్యతలు చేపట్టిన నూతన కమిటీ సభ్యులు**

వసంత పంచమి సందర్భంగా సందర్భంగా మండల తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఆలయ గౌరవ అధ్యక్షులు బర్ల సదానందం, అధ్యక్షులు తౌటం శ్రీనివాస్,కార్యదర్శి రమేష్ గౌడ్,కోశాధికారి కొమ్ము రాజేష్ లతో ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే
## బీజేపీ అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 23:**

బెల్లంపల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ బిజెపి అధ్యక్షురాలు ద్వార కళ్యాణి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల దరఖాస్తులను బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగులూరు వెంకటేష్ గౌడ్ సమక్షంలో పరిశీలించి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కూలి రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కేశవరెడ్డి, కో కన్వీనర్ పులగం తిరుపతి, రాచర్ల సంతోష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, పట్టణ ఉపాధ్యక్షులు గాండ్ల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కును రాజుల అరవింద్, ఏ రోజు శ్రీనివాస్, కె .నవీన్, ఎరుకల నర్సింగ్, గోమాస కమల, దార రాజేష్, రామోజీ శ్రీనివాస్, ఓంసాయి మహేష్, ఉప్పు లక్ష్మిలు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**-చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం-**

**జనోదయ, మందమర్రి, జనవరి 23:**



పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశిమందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సరస్వతి దేవి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు చిన్నారుల చిట్టి చేతులతో సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ అంటూ చిన్నారులతో ఓనమాలు దిద్దించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కట్ట శిరీష మాట్లాడుతూ విద్యాదేవత శ్రీ సరస్వతి మాత జన్మదినం కావడంతో ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలకు మంచి విద్యాబుద్ధులు, ఉజ్వల భవిష్యత్తు కలుగుతాయన్నారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినం రోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించాలని చాలామంది ఆశపడతారని, చిన్నారులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయించడం జరిగిందని, పిల్లలకి సరస్వతీ కటాక్షం కలగాలని కోరుకున్నారు. అనంతరం నూతనంగా పాఠశాలలో చేరే విద్యార్థులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకునే పిల్లలకు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఫోటోతో పాటు కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకున్న పిల్లలకు కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం పూజ సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి దాసరి రాములు, సిరిపురం శ్రీధర్, గడ్డం అనిల్, ఆచార్య ఆరికొల్ల సాహితీ, మాస్టర్ రమేష్ రాజా, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy


## ప్రజాస్వామ్యంలో
## ఓటు హక్కు వజ్రాయుధం

**ఎంపిడిఓ రాజేశ్వర్**



**జనోదయ, మందమర్రి జనవరి 23**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం అని 18 సం,, నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం-2026' పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సం,,లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం అధికారులు, ఐకెపి , ఉపాధి హామీ పథకం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో అర్చకుల నిరసన

**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, జనవరి 23**



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వైఖరికి నిరసనగా శుక్రవారం మధ్యాహ్నం ఆలయ అర్చకులు రాజగోపురం ముందు ధర్నాకు దిగారు.ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకులు ఒకేసారి గుంపుగా ఆలయంలోకి ప్రవేశించడంతో ఆలయ ఈవో అర్చకులను మందలించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అర్చకులకు ఈవోకు మధ్య వివాదం నెలకొంది వివాదం నెలకుంది. అర్చకుల ఆరోపణల ప్రకారరౌఈవో తన అధికారాలను దుర్వినియోగం చేస్తూ, అర్చకులను జిల్లా స్థాయి అధికారులను సైతం దుర్భాషలాడుతున్నట్లు ఆరోపించారు. ఈవో తీరు కారణంగా ఆలయ అర్చకులకు ఉద్యోగులకు మధ్య సమన్వయ లోపం ఏర్పడినట్లు తెలిపారు. ఈవోపై తక్షణ విచారణ చేపట్టాలని, ఆలయ పరిపాలనలో సమగ్ర మార్పులు తీసుకురావాలని అర్చకులు డిమాండ్ చేస్తున్నారు. కాగా అర్చకుల నిరసన కారణంగా పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులను మోహరించి భద్రత కట్టు దిట్టం చేశారు. ఇదిలా ఉండగా ఆలయ ఈఓగా శ్రీకాంతరావు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆలయ ఆదాయం ఘననీయంగా పెరిగిందని సిఫారసులకు తావు లేకుండా సంస్కరణలు తీసుకువచ్చినట్లు భక్తులు తెలిపారు.

### సమ్మక్క సారలమ్మ జాతరకు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ**
**- మినీ మేడారంగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ**



**జనోదయ, గోదావరిఖని, జనవరి 23:**

సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి గోదావరిఖని సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని, 8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలను జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్ నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని అన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టిపిసి , మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించే అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు.గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది అవసరమైన మందులుతో పాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసారని, గజ ఈత గాళ్లను అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.... పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర జరుపుకుంటామని అన్నారు. ప్రజలకు మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా సమ్మక్క సారలమ్మ జాతర అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి కమాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నామని , సీసీ కెమెరాలతో కూడిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోలివాడ ప్రాంతంలో కూడా 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే తెలిపారు.

5 నుంచి 6 లక్షల మంది పైగా భక్తులు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటారని , 2వ మేడారం గా గోదావరిఖని పేరుగాంచిందని ఎమ్మెల్యే తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదావరి నదిలో పుణ్యస్నానం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం ఫర్టిలైజర్ సిటీలోని జడ్పీ స్కూల్‌ను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి 1 జిఎం లలిత్ కుమార్, దేవదాయ శాఖ కమిషనర్ , గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి విమల సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మైనర్లు వాహనాలు నడపడం
# చట్టరీత్యా నేరం

**హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, ఏసీపీ మాధవి**




**జనోదయ, హుజూరాబాద్ జనవరి 23**

“రహదారి నిబంధనలు పాటించడం చాలా ముఖ్యమని అని హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, ఏసీపీ మాధవి పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులకు భారీ అవగాహన కల్పించారు. టౌన్ సీఐ కరుణాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో అధికారులు విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ఆర్డీఓ రమేష్ బాబు, ఏసీపీ మాధవి మాట్లాడుతూ.. యువత అప్రమత్తతపై పలు సూచనలు చేశారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని కేవలం డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని స్పష్టం చేశారు. మ ద్యం సేవించి వాహనం నడపడం వల్ల తన ప్రాణానికే కాకుండా ఎదుటివారికి కూడా ముప్పు వాటిల్లుతుందని ఆవే దన వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో సైదాపూర్ ఎస్సై స్వాతి విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సిఐలు పులి వెంకట్ గౌడ్, రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, ఎస్సైలు తిరుపతి,వివేక్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### ముగ్గురి ప్రాణాలు కాపాడిన
# ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం

**మేడారం జాతరలో 5వ బెటాలియన్ సాహసం**



**జనోదయ, మేడారం, జనవరి 23:**

తెలంగాణ అతిపెద్ద జాతర మేడారం సందర్భంగా జంపన్న వాగు వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా జరిగిన ప్రమా దంలో మునిగిపోతున్న ముగ్గురిని ఎస్‌డీఆర్‌ఎఫ్ ( రాష్ట్ర విపత్తు స్పందన దళం) 5వ బెటాలియన్, తెలంగాణ ప్రత్యేక పోలీస్ పోలీస్ సిబ్బంది సాహసోపేతంగా రక్షించారు.జంపన్న వాగులో పుణ్యస్నానాలను ఆచరించడానికి వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన భూపాలపల్లి వాసులు మేకల జంపయ్య, సరిత, శిరీష ముగ్గురు అకస్మాత్తుగా నీటిలో మునిగిపోవడంతో అక్కడ విధుల్లో ఉన్న రాందాస్,ప్రవీణ్, రాజశేఖర్, రవి, రాజు, హరీష్‌లు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. తమ ప్రాణాలనుపణంగా పెట్టి నీటిలోకి దిగి మునిగిపోతున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.






# ఒడిశా నైని బొగ్గు బ్లాక్ మర్మమేంటి ?

**తెలంగాణ** రాష్ట్ర అధికార, ప్రతి పక్ష, మీడియా వర్గాలలో నైని బొగ్గు బ్లాక్ టెండర్ ప్రక్రియ చర్చనీ యాంశంగా తెరమీదికి వచ్చింది. మొదటగా ఎన్టీవీ రాష్ట్ర మంత్రి, మహిళా అధికారులపై అనైతిక కథనాలను ప్రసారం చేసింది.దానికి కలత చెందిన కలెక్టర్ల సంఘం ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీస్ సిట్(స్పెషల్ ఇన్వెస్ట్ టీమ్)ని రంగంలోకి దించి ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్‌ను అరెస్ట్ చేసింది.మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడం భావ ప్రకటన హక్కుకు భంగకరమంటూ ప్రజా సంఘాలు ఖండించాయి.ప్రతిపక్ష బీఆర్ఎస్ నైని బొగ్గు బ్లాక్ టెండర్ చీకటి కోణాలపై విచారణకు డిమాండ్ చేసింది.ఆరోపణలను ఎదుర్కొన్న సదరు మంత్రి సగం సచ్చి బతుకుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆంధ్రజ్యోతి పత్రికైతే కొత్తపలుకు శీర్షిక పేర రాధాకృష్ణ రాసిన "బొగ్గు కోసం నీచకథనం" అంటూ పెద్ద కథనాన్ని ప్రచురించింది. అందులో కేంద్ర ప్రభుత్వం ఒడిశా రాష్ట్రంలోని నైని బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కంపెనీకి కేటాయించింది.ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ అదానీని ముందు పెట్టి ప్రతిమా శ్రీనివాస్‌కు చెందిన కంపెనీకి బొగ్గు తవ్వకాల కాంట్రాక్టు పనులను అప్ప చెప్పాలని ప్రయత్నించింది.అప్పుడు ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట రెడ్డి తన తమ్ముడికి చెందిన "సుశీ హైటెక్ కంపెనీకి"బొగ్గు తవ్వకాల కాంట్రాక్టు టెండర్‌లలో అవకాశం ఇవ్వలేదని లేఖలు రాశాడు.దానితో టెండర్ ఖరారు చేయలేని పరిస్థితి వచ్చింది ఇంతలోనే 2023 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మరల నైని బొగ్గు బ్లాక్ తవ్వకాల పనులు మొదలైనవి. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టు విక్రమార్క నైనీ బొగ్గు బ్లాక్‌ను సందర్శించి ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మార్గం సుగమం చేశాడు.2025 ఏప్రిల్ 16 న తన క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ ప్రారంభం చేశాడు.ఇక నైని బొగ్గు బ్లాక్ మట్టి తొలగింపు పనుల కాంట్రాక్టును దక్కించుకోవడానికి సదరు కాంట్రాక్టు కంపెనీలు "ఫీల్డ్ విజిట్"(క్షేత్ర స్థాయి సందర్శన) చేయాలని నిబంధన పెట్టారు.దానితో తమకు అనుకూలురైన వారికే కాంట్రాక్టు పనులను దక్కించు కోవడానికి ఫీల్డ్ విజిట్ ప్రతిపాదన పెట్టారని ఆరోపణలు వచ్చినవి.అందులో ఎన్టీవీ అధిపతి నరేంద్ర చౌదరి అల్లుడి వెన్సర్ కంపెనీ, మేఘా ఇంజినీరింగ్ కంపెనీకి జాయింట్ వెంచర్‌గా కాంట్రాక్ట్ పనులను అప్పజెప్పుటానికే ఫీల్డ్ విజిట్ నిబంధన తెచ్చారని విమర్శలు వచ్చినవి. మరల కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన సోదరుడి సుశీ హైటెక్ కంపెనీకి ఫీల్డ్ విజిట్ అవకాశం ఇవ్వాలని పట్టుబట్టాడు.చిన్న చిన్న చినుకులు పెద్ద వానగా కురిసినట్లుగా ఫీల్డ్ విజిట్ ప్రతిపాదన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు పోయి టెండర్ ఖరారు పనులు వాయిదా పడినవి.ఇంతలోనే ఎన్టీవీ రాష్ట్ర మంత్రి మహిళా అధికారిపై అనైతిక కథనాన్ని ప్రసారం చేసింది. ఆంధ్రజ్యోతి "బొగ్గు కోసం నీచకథనం" శీర్షికతో ఆర్కే రాసిన పెద్ద కథనాన్ని ప్రచురించింది.ముఖ్యమంత్రి "అబోతులు కోట్లాడి లేగ కాళ్లు విరిగొట్టిన మాదిరిగా మా రాష్ట్ర మంత్రుల గౌరవాన్ని అపవాదు తెస్తున్నారని మండిపడ్డాడు. మంత్రులపై కథనాలను రాసే ముందు ముఖ్యమంత్రినైన నాతో నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఇక ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క "నైని బొగ్గు బ్లాక్ టెండర్ ఖరారు ప్రక్రియను బెనిఫిట్ ఆఫ్ డౌట్ (విషయంపై అనుమానం ఉన్నప్పుడు అది నిజమేనా కదా?అని ఖచ్చితంగా తెలియకపోతే దానిని అనుకూలంగా తీసుకోవడం)కింద రద్దు చేస్తున్నామని తెలిపారు.

భారత ప్రభుత్వ నవరత్న కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్)కు అనుబంధ సంస్థ అయిన "సెంట్రల్ మైన్ ప్లానింగ్ డిజైన్ ఇన్స్టిట్యూట్ లిమిటెడ్" (సిఎంపిడిఐఎల్) నైనిని జియోలాజికల్ సర్వే చేసింది.ఒడిశా రాష్ట్రంలోని అంగుల్ జిల్లా,చెండిపద రెవిన్యూ శివారు,ఉపరితల వైశాల్యం 762.41 హెక్టార్లలో 455.18 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లుగా తెలిపింది.గనుల నిల్వలను 378.64 మిలియన్ టన్నులుగా, సంగ్రహించదగిన నిల్వలు 340.78 మిలియన్ టన్నులుగా పేర్కొంది.క్వారీ లోతు 550 మీటర్లు, హార్డ్ ఓట్ 870.67 మిలియన్ క్యూబిక్ మీటర్స్ గా,మొత్తం ఓబీ(మట్టి తొలగింపు)878.28 మిలియన్ క్యూబిక్ మీటర్స్‌గా,సగటు స్ట్రిప్పింగ్ నిష్పత్తి 2.58 క్యూబిక్ టన్నులుగా,బొగ్గు సగటు గ్రేడ్ జీ- 10, కిలో బొగ్గు 4,300 కేలరీల స్థూల కిలోరిఫిక్ విలువ (జీసీవీ) ఉంటుందని,జీవిత కాలం 36 సంవత్సరాలుగా ,ఆరు గ్రామాల పునరావాసం కోసం రూ.115 కోట్లు, ప్రాజెక్ట్ ఖర్చు రూ.478.85 కోట్లు,భూమి అవసరం 912.799 హెక్టార్లు,అందులో అటవీ భూమి 783.275 హెక్టార్లు,అటవేతర భూమి 129.524 హెక్టార్లుగా నివేదించింది.అయితే ఒడిశా రాష్ట్రంలో "మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్" ఉంది.ఇది మినీ నవరత్న కంపెనీ.2024--2025లో 225.17 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించింది.అట్టి నైని బొగ్గు బ్లాక్‌లో ఎంసిఎఫ్ఎల్‌తో బొగ్గు ఉత్పత్తి పనులను కొనసాగించకుండా ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పారు.భారత ప్రభుత్వం బొగ్గు మంత్రిత్వ శాఖ ఫైల్ నెంబర్ 130/6/8/2007- సీఏ- 1, తేది 25/07/2007న జాయింట్ వెంచర్ కంపెనీలైన "గుజరాత్ మినరల్ దెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్"(జీఎండీసీఎల్),"పాండిచ్చేరి ఇండస్ట్రియల్ ప్రమోషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్" (పీఐపిడిఐసీఎల్)లకు కేటాయించారు. బొగ్గు గనుల జాతీయకరణ చట్టం 1973,సెక్షన్ 3(3)(ఎ)(అ) మరియు రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు గనులను సవరించిన విధానాలను అనుసరించి ప్రభుత్వ కంపెనీ డిస్పెన్సేషన్ కింద "నైని కోల్ కంపెనీ లిమిటెడ్ (ఎన్సిసిఎల్)పేర కేటాయించారు.దాని బొగ్గును అంగుల్ ఒడిశా లేదా దుమ్ కైన్ సమీపంలో జార్ఖండ్ లో ప్రతిపాదిత 1500 - 2000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంకు సరఫరా చేసే లక్ష్యంగా తెలిపారు.కాని దాదాపు ఏడు సంవత్సరాల పిదప జీఎండీసీఎల్ మరియు పిఐపిడిఐసీఎల్ ల నుండి కేటాయింపును ఉపసంహరించుకున్నారు.

> ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి "రెండు అంబోతులు కొట్లాడి లేగ కాళ్లు విరిగొట్టిన చందంగా మీడియా రాష్ట్ర మంత్రుల పైన కథనాలు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. మీడియా కథనాలను ముఖ్యమంత్రిగా ఖండించడమో లేదా విచారణకు ఆదేశించడమో చేయాలి. కాని మీడియాను అంబోతులుగా, మంత్రులను లేగదూడలుగా ఉపమానం చేయడాన్ని ప్రజలు నవ్వుకుంటున్నారు.

నైని బొగ్గు బ్లాక్ ను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 2015 ఆగస్ట 13 న సింగరేణి కంపెనీకి పునః కేటాయించింది.మైన్ డెవలపర్ కమ్ ఆపరేటర్(ఎండీఓ)ప్రతిపాదికన సింగరేణి తీసుకుంది.మంచిర్యాల జిల్లా జైపూర్ దగ్గర"2ల6=1200 మెగావాట్ల "సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్టీపీపీ) మరియు కొత్తగా నిర్మించబోయే 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర బొగ్గు సరఫరా గురించి కేటాయించారు.ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 ఆగస్ట్ 7న ఎస్టీపీపీని దేశానికి అంకితం చేశారు.వాస్తవంగా నైని బొగ్గు బ్లాక్ బొగ్గును రవాణా చేసుకుని ఎస్టీపీపీకి వాడుకోవడం లాభదాయకం కాదు.ఎందుకంటే?



నైని బొగ్గు బ్లాక్ బొగ్గును రోడ్ మార్గం ద్వారా రవాణా చేసుకోవడానికి 816 కిలో మీటర్ల దూరం ఉంటుంది.రైల్వే వ్యాగిన్ల ద్వారా రవాణా చేసుకోవడానికి "జరపాడ రైల్వే సైడింగ్ ప్రణాళికతో 60 కిలో మీటర్ల రైల్వే మార్గం నిర్మించుకోవాలి.ఇప్పటికే ఎస్టీపీపీ ఉత్పత్తి వ్యయాన్ని/నష్టాలను తగ్గించుకోవడానికి వంతెన నిర్మాణాన్ని పొడిగించాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఏఐ)సూచించింది. నైని బొగ్గు బ్లాక్ లో నిజానికి 2021--2022 లోనే బొగ్గు ఉత్పత్తి కావలసి ఉన్నప్పటికీ ఇప్పటికే నాలుగు సంవత్సరాలు ఆలస్యం అయిందని "నీతి ఆయోగ్" పేర్కొంది.సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కు 10 కిలో మీటర్ల నుండి 60 కిలో మీటర్ల పరిధిలో రోజుకు దాదాపు లక్షా యాభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తిని తీసే బొగ్గు గనులు ఉన్నవి. తలాపునే 15 కిలో మీటర్ల దూరంలో ఇందారం, శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నవి.అయినప్పటికీ 816 కిలోమీటర్ల దూరంలో ఉన్న నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు రవాణా చేసుకోవడంలో మర్మమేమిటో ప్రజలకు అంతుబట్టడం లేదు.

గత 15 రోజులుగా నైని బొగ్గు బ్లాక్ టెండర్ల కాంట్రాక్టు పనుల కేటాయింపుల్లో రాష్ట్ర మంత్రుల్లో విభజన రేఖ ఏర్పడింది. టెండర్ల పనుల కేటాయింపు ప్రక్రియను తప్పు పట్టిన మంత్రిపై అపవాదు అనైతికత కథనాన్ని ఎన్టీవీ ఛానల్ ప్రసారం చేసింది.దానికి పోటీగా ఆంధ్రజ్యోతి ""బొగ్గు కోసం నీచ కథనం"ను ప్రచురించింది.మీడియా రెండు శిబిరాలుగా చర్చోపచర్చలు చేస్తుంది.ఇక ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి "రెండు అంబోతులు కొట్లాడి లేగ కాళ్లు విరిగొట్టిన చందంగా మీడియా రాష్ట్ర మంత్రుల పైన కథనాలు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా కథనాలను ముఖ్యమంత్రిగా ఖండించడమో లేదా విచారణకు ఆదేశించడమో చేయాలి. కాని మీడియాను అంబోతులుగా, మంత్రులను లేగదూడలుగా ఉపమానం చేయడాన్ని ప్రజలు నవ్వుకుంటున్నారు. నైని బొగ్గు బ్లాక్ టెండర్‌లలో జరిగిన అవకతవకలపై కేంద్ర బొగ్గు గనులు మరియు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కూడా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మతిస్తే ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్ టెండర్ పై సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్)విచారణకు ఆదేశిస్తామని ప్రకటించారు.నైని బొగ్గు బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణల దృష్ట్యా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు టెండర్‌ను రద్దు చేసింది.భారత ప్రభుత్వ బొగ్గు గనుల మంత్రిత్వ శాఖనేమో ఫైల్ నెంబర్ సిఏ--28/1/2026 సిఏ ఆదేశాలతో ద్విసభ్య కమిటీతో విచారణ జరిపి మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరింది.ఇక్కడ సింగరేణి కంపెనీ మనుగడను కాంక్షించే ప్రజలు, కార్మికులు, నైని బొగ్గు బ్లాక్ తవ్వకాలపై సీబీఐ విచారణకు ఆదేశిస్తూనే తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కంపెనీ డబ్బులతో భూగర్భ పరిశోధన చేసి బొగ్గు ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న మణుగూరు పికె ఓసీపీ,తాడిచర్ల బ్లాక్ -2,పెనుగడప, కోయగూడెం,సత్తుపల్లి బొగ్గు బ్లాక్‌లను టెండర్/బిడ్డింగ్ ప్రక్రియలు లేకుండా "ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్"(ప్రభుత్వ సంస్థ)కు కేటాయింప చేసి సింగరేణి అభివృద్ధికి తోడ్పడాలని కోరుచున్నారు.

మేరుగు రాజయ్య

సెల్ నంబర్ 9441440791



# వరంగల్‌లో రౌడీ షీటర్ బహిష్కరణ

**తొలిసారి చర్యలు తీసుకున్న సీపీ**

**రౌడీయిజం చేస్తే సహించేది లేదు**

**క్రిమినల్స్‌కు భయపడకుండా సమాచారం ఇవ్వాలి**

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

**జనోదయ, వరంగల్ క్రైమ్, జనవరి 23:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మిల్స్ కాలనీకి చెందిన రౌడీషీటర్ వంచనగిరి సురేష్ ఏ కోతి సురేష్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి బహిష్కరణ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీ షీటర్ వంచనగిరి సురేష్‌పై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లి (వరంగల్ మెట్రోపా లిటన్ ఏరియా పోలీస్ చట్టం, 20 15) లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆరు నెలలు బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఈ ఉత్తర్వుల జారీ అనంతరం మిల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ రమేష్, ఎస్.ఐ మిథున్ నిందితుడు కోతి సురేష్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దులో సీపీ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు.

**గతంలో అనేక నేరారోపణలు..**

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన వంచనగిరి సురేష్ రౌడీషీటర్‌గా గుర్తించబడిన వ్యక్తి కాగా, అతనిపై గతంలో పలు తీవ్రమైన నేర కేసులు నమోదై ఉన్నాయి. ఆయా కేసులు ప్రజలలో భయాందోళనలను సృష్టిస్తూ, శాంతి యుత జీవన విధానానికి ఆటంకం కలిగించినట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇతని అక్రమ కార్యకలాపాల కారణంగా ప్రజలు ఫిర్యాదులు చేయడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, అతనికి కారణాలు చూపించాలని నోటీసు జారీ చేయగా, సంబంధిత అధికారుల ఎదుట హాజరుకాలేదు. ఎలాంటి వ్రాత పూర్వక వివరణ ఇవ్వ కపోవడంతో, అతని వైఖరి ప్రజాశాంతికి ముప్పుగా మారిందని నిర్ధారణకు వచ్చారు.

**ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చర్యలు...**

ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, వంచనగిరి సురేష్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు (6) నెలల కాలానికి వెంటనే బయటకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి. కోర్టు హాజరు కోసం మాత్రమే ముందస్తు అనుమతితో కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇవ్వబడుతుంది. వరంగల్ పోలీస్ కమి




షనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా నేరాలపై సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

---

# జాతర మధ్యలో బస్సులు నిలపొద్దు




**డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ ఖచ్చితంగా నిర్వహించాలి**

**ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేయొద్దు**

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

**జనోదయ, హనుమకొండ, జనవరి 23:**

మేడారం జాతరకు వెళ్లే మార్గంలో బస్సులను నిలిపివేసి ప్రయాణికులకు టికెట్లు జారీ చేయవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆర్టిసి అధికారులకు సూచించారు. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కాబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. సమావేశంలో ముందుగా గత జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, కారణాలతో పాటు, పోలీస్, ఆర్టీసీ సంయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతర ఆర్టీసీ శాఖ చేసిన ఏర్పాట్లపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయ భాను పోలీస్ కమిషనర్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగవద్దు...**

ఎప్పటికప్పుడు మేడారం జాతరకు తరలి వస్తున్న భక్తుల రద్దీని గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని స్పష్టం చేశారు. గతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవద్దనీ, డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలి అని తెలిపారు. ఒక వేళ బస్ బ్రేక్ డౌన్ అయితే రోడ్డుపై నిలిచిన పోయిన బస్‌ను తక్షణమే మరమ్మతు చేసే విధంగా టెక్నీషియన్లను అందుబాటులో వుండే విధంగా క్యాంప్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. బస్సులను రోడ్ల ఇరువైపులా నిలిపివేయవద్దని, బస్టాండ్ నుండి బయలుదేరే బస్సులు ఎక్కడ అగకుండా మేడారం బస్టాండ్‌లో మాత్రమే బస్ ఆగుతుందని, భక్తులు కాలకృత్యాలు తీర్చుకొని, తినుబండారాలు తమ వెంట తెచ్చుకోవాలని బస్టాండ్‌లో అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని సీపీ ఆర్టీసీ అధికారులకు వివరించారు.

**ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి...**

హన్మకొండ బాల సముద్రం నుండి జాతరకు వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తూ చర్యలు తీసుకోవాలని, అదే విధంగా నగరంలో ఏదైనా ట్రాఫిక్ అంతరాయం కలిగితే జాతరకు వెళ్లే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల నుండి తరలించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవసింది ట్రాఫిక్ అధికారులకు సూచించారు. సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, దార కవిత, ఆర్టీసీ , ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్.యంలు భాను కిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవి చందర్, అర్పిత,ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత ఇతర పోలీస్, ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

---

## హుజురాబాద్‌కి నూతన మున్సిపల్ కమిషనర్



**జనోదయ, హుజురాబాద్ జనవరి 13**

హుజురాబాద్ పట్టణ పురపాలక సంఘానికి నూతన మున్సిపల్ కమిషనర్‌గా సయ్యద్ ముసబ్ అహ్మద్ శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీ కార్యాలయంలో చార్జ్ తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూౌపట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ముని సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190

9618616110







మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy

జనోదయ



ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్  ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు.

# లీకుల పేరిట డ్రామా



**సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం**

**సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా**

**ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు**

**సీఎం రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్**

**ఫోన్  ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం**

**లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు**

**విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా**

**హైదరాబాద్, జనవరి23:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికా రులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీ ఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్  ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.

**వారి దోపిడీపై సిట్  వేయరా..**

పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

**అవసరమైతే మళ్లీ విచారణ : సజ్జనార్**

**తప్పుడు కథనాలతో సంబంధం లేదు..**



మాజీ మంత్రి కేటీఆర్  ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన విషయం తెలిసిందే. ఈ విచారణ అనంతరం సిట్ చీఫ్  సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

**సీఎం బావమరిదే కింగ్ పిన్..**

**ఆధారాలున్నా చర్యలెందుకు లేవు..**

**రేవంత్‌కు కేటీఆర్ ప్రశ్న**

సింగరేణి కుంభకోణంలో సీఎం రేవంత్ బావమరిది కింగ్ పిన్ అని అన్ని ఆధారాలున్నా.. సిట్ ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తాను అడిగిన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని చెప్పారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. కుంభకోణంపై ప్రశ్నించారు. “రెండేళ్ల అసమర్ధ పాలన నుంచి దృష్టి మళ్లించేందుకే కాలక్షేప కథాచిత్రాలు నడుపుతున్నారు. ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను అడిగాను. సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఏవో కొన్ని పేర్లు చెప్పి వాళ్లు తెలుసా అని అడిగారు. అడిగిందే అడిగారు. తిప్పితిప్పి అడిగి చిరాకు పెట్టారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.. వారి ఫోన్లను ట్యాప్ చేశామనే ప్రచారం నిజమేనా అని సిట్‌ను అడిగా. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని ప్రశ్నించా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్ప లేదని సిట్ అధికారులు చెప్పారు. ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావడం లేదా అని సిట్‌ను అడిగా. నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు. తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నా.

## కేటీఆర్ తీరు హాస్యాస్పదం

**మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది**

**కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలి : మహేశ్ గౌడ్**



**హైదరాబాద్, జనవరి 23:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్  తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ తనపై వ్యక్తిగత హననం చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రాజ్యాంగం ప్రకారమే విచారణ జరుగుతోందని.. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకునేవాళ్లమని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంపై కేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఇద్దరు వ్యక్తుల మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించినట్లే అని పీసీసీ చీఫ్ తెలిపారు. కేటీఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని వ్యాఖ్యానించారు. ‘బట్ట కాల్చి మీద వేసి పారిపోతామంటే కుదరదు. అలీ బాబా 420 దొంగల మాదిరి కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసింది. స్టువర్ట్‌పురం దొంగల బ్యాచ్ బీఆర్ఎస్’ అని తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆగిపోకుండా ‘ఆరనీకుమా ఈ దీపం కార్తీక దీపం’ అంటూ కేటీఆర్ రాగాలు తీస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదమని, తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే సమాధానం లేదని మహాశ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రమైందని, దీన్ని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని మహేశ్ గౌడ్ అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ హయంలో కేవలం మూడు నెలల్లో 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయిందని వెల్లడించారు.

# సాయి విన్నర్స్ ఎడ్జ్ హైస్కూల్‌లో వసంతపంచమి వేడుకలు..

**భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ, అక్షరాభ్యాసం**

**జనోదయ గంగాధర జనవరి 23:**
వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగాధర మండల కేంద్రంలోని మధురానగర్‌లో ఉన్న సాయి విన్నర్స్ ఎడ్జ్ హైస్కూల్‌లో భక్తిశ్రద్ధలతో సరస్వతి దేవి పూజతో పాటు అక్షరాభ్యాస కార్యక్రమాన్నినిర్వహించారు. జ్ఞానం, విద్య, సంస్కృతికి ప్రతీకైన ఈ పర్వదినాన్ని పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించి, విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. చిన్నారులు తొలిసారి అక్షరాలు రాస్తూ కనిపించడంతో పాఠశాల వాతావరణం ఆనందం, ఉత్సాహంతో నిండిపోయింది. సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శివరామకృష్ణ, డైరెక్టర్లు రంజిత్ కుమార్, తేజస్విని, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ, జనవరి 23 నుంచి 31 వరకు ఉచిత అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వసంతపంచమి వేడుకలు విద్యార్థుల్లో జ్ఞానపిపాసను మరింత పెంచినట్లయ్యాయి.





# చైన్ స్నాచింగ్‌కు చెక్_ _ _ ఇద్దరు నిందితుల అరెస్ట్

**-ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**

**జనోదయ,పెద్దపల్లి/రామగిరి జనవరి 23:**
రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలకు తెరదించి, ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి తెలిపారు. వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని ప్లాన్‌తో దాడులకు పాల్పడిన ఈ ఘటనలు స్థానికంగా కలకలం రేపాయి.పాలకుర్తి మండలం జి.డి. నగర్ గ్రామానికి చెందిన కోమ్రే ప్రణయ్ (30), బైక్ మెకానిక్, అతని స్నేహితుడు షేక్ సఫీయుద్దీన్ (30), టెంట్ హౌస్-డెకరేషన్ పనులు చేసే వ్యక్తి కలిసి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డట్టు విచారణలో ఒప్పుకున్నారని పోలీసులు వెల్లడించారు.
జనవరి 3, 4 తేదీల్లో కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో తిరుగుతూ వృద్ధ మహిళలను టార్గెట్‌గా చేసుకున్న నిందితులు, లద్నాపూర్ గ్రామం సమీపంలో రోడ్డుపక్కన నిద్రిస్తున్న వృద్ధురాలిపై దాడి చేసి బంగారు పుస్తెల తాడు తెంపుకుని పరారయ్యారు. అనంతరం జనవరి 11న సెంటినరీ కాలనీలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడును తెంపుకుని గోదావరిఖని వైపు పారిపోయారు. మరో ఘటనలో బేగంపేట గ్రామంలో వృద్ధురాలిపై ప్రయత్నం చేయగా ప్రజలు రావడంతో బైక్ వదిలేసి తప్పించుకున్నారు. చోరీ చేసిన బంగారాన్ని మహారాష్ట్రలో విక్రయించేందుకు కాలేశ్వరం వైపు వెళ్తుండగా, సెంటినరీ కాలనీ వద్ద రామగిరి పోలీసులు ఇద్దరినీ చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు బంగారు పుస్తెల తాళ్లు (సుమారు 41 గ్రాములు), రెండు ద్విచక్రవాహనాలు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసును వేగంగా ఛేదించిన రామగిరి ఎస్‌ఐలు టి. శ్రీనివాస్, దివ్య, ముత్తారం ఎస్‌ఐ రవికుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది, గోదావరిఖని ఏసీపి మడత రమేష్ లను పెద్దపల్లి డీసీపీ అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.



## సుభాష్‌నగర్‌లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి

**జనోదయ,కమాన్‌పూర్ జనవరి 23:**
కమాన్‌పూర్ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సుభాష్ యూత్ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్ నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "నీవు రక్తం ఇస్తే నేను స్వాతంత్ర్యం ఇస్తాను" అనే నినాదంతో యువతలో అగ్ని రగిలించిన నేతాజీ స్ఫూర్తి నేటి తరానికి కూడా అంతే ప్రాసంగికమని పేర్కొన్నారు. యువత దేశం కోసం ఆలోచించే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధన కోసం ఆయుధపోరాటానికైనా సిద్ధపడిన నేతాజీ ధైర్యం, దేశభక్తి తరతరాలకు మార్గదర్శకమని అన్నారు.సగర సంఘం అధ్యక్షుడు రేవల్లి శంకర్ మాట్లాడుతూ, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన ద్వారా భారతీయుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నేతాజీ స్వయంకృషి, త్యాగాల ప్రతీకగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా సుభాష్ యూత్ సభ్యులు నేతాజీ ఆశయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ యూత్ మాజీ అధ్యక్షులు గట్టు సతీష్ గౌడ్, కౌజుల రాజు, కాటిపెల్లి సుమన్, ధోనికేన అఖిల్, ఆసం శ్రీనివాస్, పెండ్యాల రాజ్ కుమార్, కోలేటి శ్రీనివాస్, యూసఫ్ లల్లు, అఖిల్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**•విద్యార్థులకు పలుకలు,నోటు పుస్తకాలు పంపిణీ చేసిన చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు మల్యాల శేఖర్ గౌడ్**

**జనోదయ,కమాన్‌పూర్ జనవరి 23:**
వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ విద్యార్థులకు పలుకలు, నోటు పుస్తకాలు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానదేవత సరస్వతి ఆశీస్సులతో విద్యార్థులు విద్యలో, నైతిక విలువల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వసంత పంచమి విద్యార్థుల జీవితాల్లో జ్ఞానం, సృజనాత్మకత, సానుకూల ఆలోచనలకు ప్రతీక అని పేర్కొన్నారు. చిన్నాటి నుంచే సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలిగితే భవిష్యత్‌లో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ రెడ్డి,మల్యాల మహేష్ గౌడ్,బిజెపి నాయకులు మచ్చగిరి రాము,జంగపల్లి అజయ్,సిద్దిపల్లె ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వసంత పంచమిని ఆనందంగా జరుపుకున్నారు.







## ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో మెగా పేరెంట్స్–లెక్చరర్స్ మీటింగ్

**జనోదయ, గంగాధర | జనవరి 23:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో గురువారం మెగా పేరెంట్స్ & లెక్చరర్స్ మీటింగ్ (PTM)ను నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై కళాశాల విద్యా ప్రగతిపై చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణాంజనేయ మాట్లాడుతూ, వివిధ రంగాల్లో సక్సెస్ సాధించిన పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు, అధ్యాపకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కోసం విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డు నివేదికలను తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థుల విద్యాస్థాయి, హాజరు, ప్రవర్తన తదితర అంశాలపై ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.










## బీజేపీ ఎన్నికల ప్రచారం ప్రారంభం

**•ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి బీజేపీ నాయకులు**


జనోదయ,8వ కాలనీ జనవరి 23: భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ ప్రచారంలో భాగంగా 17వ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, 8వ కాలనీ పరిధిలోని ఏడు డివిజన్లలో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీనివాస్‌తో పాటు మైనారిటీ నాయకులు ఎస్‌కే పాషా తదితరులు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించి నగర అభివృద్ధికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు.



## తప్పుడు మరణ ధ్రువీకరణతో ఆసరా పెన్షన్ స్వాహా..

**గర్శకుర్తి గ్రామ కార్యదర్శి తిరుపతి సస్పెండ్**

**జనోదయ, గంగాధర | జనవరి 23:**
మండలంలోని గర్శకుర్తి గ్రామంలో తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రంతో ఆసరా పెన్షన్ డబ్బు స్వాహా చేసిన కేసులో గ్రామ కార్యదర్శి తిరుపతిని అధికారులు ఈరోజు సస్పెండ్ చేశారు. ఘటనపై ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో జిల్లా అధికారులు స్పందించి ఈ చర్యలు చేపట్టారు. గ్రామానికి చెందిన చిందం లక్ష్మి అనే మహిళ 2017లోనే మృతి చెందగా, ఆమె ఇటీవల మరణించినట్లు చూపిస్తూ గ్రామ కార్యదర్శి తిరుపతి తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ పత్రాన్ని బ్యాంకులో సమర్పించి సుమారు తొమ్మిదేళ్లుగా మృతురాలి ఖాతాలో జమైన ఆసరా పెన్షన్ సొమ్ము రూ.1,53,391ను కుటుంబ సభ్యులు గ్రామ కార్యదర్శితో కుమ్మక్కై డ్రా చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారంపై ఎంపీడీవో దమ్మని రాము పూర్తిస్థాయి విచారణ చేపట్టి, నాలుగు రోజుల క్రితమే మృతురాలి కుటుంబ సభ్యుల నుంచి స్వాహా చేసిన ఆసరా పెన్షన్ డబ్బును రికవరీ చేసి ప్రభుత్వ ఖాతాకు జమ చేశారు. తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేసిన గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేయడంతో విషయం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లింది. ఎంపీడీవో పంపిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామ కార్యదర్శి తిరుపతిని తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై మరింత లోతైన విచారణ చేపట్టి, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశముందని సమాచారం.


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (PW), KARIMNAGAR
PRESENT: SMT. PAMELA SATPATHY, I.A.S.,

Proc. No. A3/3732/2025-Pts., Dated: 22.01.2026

Sub: Establishment-Panchayat Secretaries – Sri M.Thirupathi, Panchayat Secretary Grade-IV, Gram Panchayat Garshakurthi of Gangadhara Mandal – Death Certificates issued twice by the Panchayat Secretary Garshakurthi – Pension illegally drawn by pensioner's legal heirs after expiry of pensioner – Detailed report – Submitted – Placed under suspension – Orders – Issued.

Ref: 1.Adverse news published advert to the JPS Garshakurthy on Dated:11.11.2025
2.Lr No.C/Cheyutha/Gangadhara/2025, Dt:18.11.2025 of the Mandal Parishad Development Officer, MPP Gangadhara.

&&&

ORDER:

Whereas, it has come to the notice of the undersigned who is the competent authority that, Sri M.Thirupathi, Panchayat Secretary Grade-IV, Gram Panchayat Garshakurthi of Gangadhara Mandal has issued Death Certificates twice without verifying previous Gram Panchayat records, without field enquiry of individual's residence/neibours & with mollified intension and willful negligence while discharging his legitimate responsibilities to illegal financial benefit to her legal heir and cause to loss of Government funds and shown gross negligence and dereliction of his legitimate dues.

In view of the above circumstances and in exercise of the powers conferred under Sub-Rule(1) of Rule 8 of Telangana State Civil Service (CC&A) Rules, 1991, the undersigned being appointing authority hereby place Sri M.Thirupathi, Panchayat Secretary Grade-IV, Gram Panchayat Garshakurthi of Gangadhara Mandal under suspension from the date of communication of this order, and which shall be in force until further orders.

It is further directed that, during the suspension period the said individual should not leave the headquarters without obtaining prior permission from the higher authority.

The individual is eligible for payment of Subsistence Allowance as per rules in force.

The Mandal Parishad Development Officer, MPP Gangadhara is hereby directed to take necessary action and make necessary entries in the Service Register of the individual forthwith.

(UNDER NOTE APPROVAL OF DISTRICT COLLECTOR (P.W) KARIMNAGAR)

For District Collector (PW),
Karimnagar

To

## లోక కళ్యాణార్థం సైకిల్ యాత్ర..

**జనోదయ, కరీంనగర్ | జనవరి 23:**
లోక కళ్యాణం, శాంతి, సమృద్ధి సాధన లక్ష్యంగా కరీంనగర్ జిల్లా నుంచి రాజస్థాన్ సరిహద్దులోని ప్రసిద్ధ బగ్లాముఖి మాత అమ్మవారి ఆలయం వరకు సైకిల్ యాత్రను ప్రారంభించారు. కరీంనగర్ దుర్గ మాత ఆలయ పీఠాధిపతి రాజా రాందాస్‌తో పాటు ఆలయ అర్చకులు మరో ముగ్గురు ఈ ఆధ్యాత్మిక సైకిల్ యాత్రలో పాల్గొంటున్నారు. అమ్మవారి ఆశీస్సులతో సమస్త లోకానికి శుభం కలగాలనే సంకల్పంతో ఈ యాత్రను చేపట్టినట్లు వారు తెలిపారు. కరీంనగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తిశ్రద్ధలతో యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాజా రాందాస్ మాట్లాడుతూ, భౌతిక జీవనంలో పెరుగుతున్న అశాంతి, అన్యాయం, ప్రకృతి అసమతుల్యత తొలగి, ప్రజల్లో ధార్మిక చైతన్యం, మానవ విలువలు పెరగాలనే ఉద్దేశంతో ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. సైకిల్ యాత్ర ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ యాత్ర కరీంనగర్ నుంచి వివిధ రాష్ట్రాల మీదుగా సాగుతూ, రాజస్థాన్ సరిహద్దులోని బగ్లాముఖి మాత ఆలయానికి చేరుకుంటుందని తెలిపారు. మార్గమధ్యంలో పలు గ్రామాలు, పట్టణాల్లో భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సైకిల్ యాత్ర విజయవంతం కావాలని భక్తులు, స్థానికులు అమ్మవారి ఆశీస్సులు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.






## ప్రాణాలకు భరోసా_ _ _

**-రక్తదానంతో మరోసారి మానవత్వం చాటిన చత్రపతి శివాజీ యువసేన**



జనోదయ,కమాన్‌పూర్ జనవరి 23:
సమాజంలో సేవే ధ్యేయంగా ముందుకు సాగే యువత ఉన్నంతకాలం మానవత్వానికి ఎప్పటికీ కొదవ ఉండదనే విషయాన్ని మరోసారి నిరూపించింది చత్రపతి శివాజీ యువసేన. ముత్తారం మండలానికి చెందిన కాట్ల ఓదమ్మ చల్మడ ఆనందరావు హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ, అత్యవసరంగా A+ రక్తం అవసరమైన పరిస్థితిలో యువసేనను ఆశ్రయించారు. సమాచారం అందిన వెంటనే స్పందించిన చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ స్వయంగా హాస్పిటల్‌కు చేరుకుని రక్తదానం చేశారు. విశేషమేమిటంటే,ఇది ఆయన చేసిన 26వ రక్తదానం కావడం. నిమిషాల వ్యవధిలో తీసుకున్న ఈ నిర్ణయం ఓ కుటుంబానికి ఆశను, ఓ ప్రాణానికి జీవనాన్ని అందించింది. మాటలకే పరిమితం కాకుండా చేతలతో సేవ చేసే యువతే సమాజానికి అసలైన బలం అనే భావనను ఈ ఘటన బలంగా ప్రతిబింబించింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడడం మహత్తరమైన మానవ సేవ అని స్థానికులు ప్రశంసించారు. అవసరంలో ఉన్న వారికి ముందుండి అండగా నిలుస్తున్న చత్రపతి శివాజీ యువసేన సేవా పంథా ప్రజల హృదయాల్లో మరింత స్థానం పాదించుకుంటోంది.

## రెండో టీ20లో

# టీమిండియా జయకేతనం

### అర్ధశతకంతో రెచ్చిపోయిన సూర్య, ఇషాన్..

**రాయ్‌పూర్:** పొట్టి ప్రపంచకప్‌లోపే భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(82 నాటౌట్) ఫామ్ అందుకున్నాడు. టీ20ల్లో తానొక సంచలనమని చాటుతూ రాయ్‌పూర్‌లో న్యూజిలాండ్ బౌలర్లకు తన విధ్వంసాన్ని కళ్లకు కట్టాడు. టీమిండియాపై రికార్డు స్కోర్ కొట్టి విజయంపై ధీమాగా ఉన్న కివీస్ ఆశల్ని ఆవిరి చేస్తూ అర్ధ శతకంతో రెచ్చిపోయాడు. ఇషాన్ కిషన్(76) మెరుపు హాఫ్ సెంచరీతో గట్టి పునాది వేయగా.. సూర్య, శివం దూబే(36 నాటౌట్) జోడీ కివీస్ బౌలర్లపై పిడుగల్లే విరుచుకుపడింది. దూబే భారీ సిక్సర్లతో బెంబేలెత్తించగా.. మిస్టర్ 360 తన క్లాస్ ఆటతో ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఫలితంగా వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా.. 2-0తో ఆధిక్యంలో దూసుకెళ్లింది.పొట్టి ఫార్మాట్‌లో భారత జట్టు జోరుకు న్యూజిలాండ్‌కు రెండో ఓటమి తప్పలేదు. 206 పరుగులతో టీమిండియా ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా మ్యాచ్‌ను కాపాడుకోలేకపోయింది కివీస్. 6 పరుగులకే ఓపెనర్లు సంజూ శాంసన్(6) అభిషేక్ శర్మ(0)లు పెవిలియన్ చేరినా.. ఇషాన్ కిషన్(76) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి, స్టాండ్స్‌కు పంపిన ఈ చిచ్చరపిడుగు 21 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు.మరో ఎండ్‌లో సూర్య కుమార్ యాదవ్( 82 నాటౌట్) సైతం పెట్రేగిపోయాడు. 9వ ఓవర్లో 4, 4, 4, 4, 6, 2తో 24 రన్స్ పిండుకున్నాడు. ఏడాది తర్వాత మునపటి సూర్యను తలపించిన అతడు 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇషాన్ ఔటయ్యాక శివం దూబే(36 నాటౌట్) ఉప్పెనలా కివీస్ స్పిన్నర్లను హడలెత్తించాడు. సోధీ ఓవర్లో అతడు ఏకంగా 100 మీటర్ల సిక్సర్‌తో చెలరేగాడు. ఈ జోడీ విధ్వంసానికి 16.2 ఓవర్లలోనే టీమిండియా మ్యాచ్‌ను ముగించి సిరీస్‌లో 2-




0తో ముందంజలో ఉంది.తొలి టీ20లో కంగుతిన్న న్యూజిలాండ్‌కు రాయ్‌పూర్‌లో ఓపెనర్లు డెవాన్ కాన్వే(19), టివ్ సీఫర్ట్(24)లు శుభారంభమిచ్చారు. అర్ష్‌దీప్ సింగ్ ఓవర్లో మూడు ఫోర్లు, సిక్సర్‌తో 18 రన్స్ పిండుకున్నాడు కాన్వే. హర్షిత్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగాడు





సీఫర్ట్. వీరిద్దరి జోరుతో ఓవర్‌కు పది చొప్పున రన్స్ రాగా నాలుగో ఓవర్లోనే స్కోర్ 40 దాటింది. ఈ ద్వయాన్ని రానా విడదీశాడు. కాసేపటికే వరుణ్ ఓవర్లో భారీ షాట్ ఆడాలనుకున్న సీఫర్ట్ .. చేతికి చిక్కాడు. కానీ, రచిన్ రవీంద్ర(44) ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడి గ్లెన్ ఫిలిప్స్ (19)తో కలిసి 25 బంతుల్లోనే 50 రన్స్ జోడించాడు.డేంజరస్ ఫిలిప్స్‌ను కుల్దీప్ వెనక్కి పంపగా.. వన్డేల్లో దంచిసిన డారిల్ మిచెల్(18)ను శివం దూబే డగౌట్ చేర్చడంతో స్కోర్ వేగం తగ్గింది. అర్ధ శతకానికి చేరువైన రవీంద్రను .. చాప్‌మన్ ఔటయ్యాక కెప్టెన్ శాంట్నర్(47 నాటౌట్) ధనాధన్ ఆటతో దడపుట్టించాడు. డెత్ ఓవర్లలో బౌండరీలతో చెలరేగిన కివీస్ సారథి.. జకరీ ఫౌల్క్స్(15 నాటౌట్)తో కలిసి 19 బంతుల్లోనే 47 రన్స్ జోడించాడు. దాంతో.. భారత్‌పై టీ20ల్లో న్యూజిలాండ్ రికార్డు స్కోర్ చేసింది. ఇది వరకూ 2017లో నమోదు చేసిన 196/2 అత్యధికంగా ఉండేది.

## బెల్లంపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 23:**



బెల్లంపల్లి పట్టణంలో యు ఐ డి ఎఫ్, డిఎంఎఫ్టి నిధులతో శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రడగంబాల బస్తీలో రూ కోటి 25 లక్షల వ్యయంతో రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. రూ 2 కోట్ల వ్యయంతో రామ్ నగర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. రూ 10 కోట్ల 70 లక్షల వ్యయంతో మెయిన్ బజార్ నుండి కొత్త బస్టాండ్ వరకు వాటర్ డ్రైనేజీ పనులు, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ చుట్టూ పార్కింగ్ ఏరియా పనులకు శంకుస్థాపన చేశారు. ఇంట్లో ఏం కాలనీలో వెల్ఫేర్ సెంటర్ వద్ద రూ 55 లక్షల వ్యయంతో రోడ్డు ,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 65 డిపి ఏరియాలో రూ 200 వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బెల్లంపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకే దశలవారీగా అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టినట్లు ఎమ్మెల్యే వినోద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

### క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌గా

## మారుతి ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**జనోదయ, మందమర్రి జనవరి 23:**



క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌గా మారుతి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బాధ్యతకు స్వీకరించి మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఇదిలా ఉండగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను కార్యాలయం అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673